విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,


# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం 21 డిసెంబర్ 2025




విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
ఆదివారం 21 డిసెంబర్ 2025

# కాపు వద్దు కాలవ వద్దు మెట్టు అసలే వద్దు కాంగ్రెస్ పార్టీనే మనకి ముద్దు

రాయదుర్గం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ముగ్గురు నాయకులకు మూడు మూడు సార్లు అవకాశం ఇచ్చిన రాయదుర్గం ప్రజలకు వారు చేసిందేమిటో జీ ఓ లతో పాటుగా శ్వేత పత్రాలు విడుదల చేయాలని డిమాండ్ చేసిన గౌని ప్రతాప్ రెడ్డి

గత 18 నెలల క్రితం భారీ ఓట్లతో, భారీ సీట్లతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వంలో లుకలుకలు చూసి వీరికా మేము బాధ్యతలు ఇచ్చింది వీరా మా నాయకులు? ఇలాంటివారు అధికారంలో ఉంటే సంక్షేమానికి , అభివృద్ధికి తూట్లు పొడుస్తారే గాని రాయదుర్గం నియోజకవర్గం బాగోగులు వీరికి అస్సలు పట్టవు అని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు.

రాయదుర్గం సర్వతో ముఖాభివృద్ధికి ఏమాత్రం ఆలోచించకుండా తమ తమ స్వప్రయోజనాలే పరమావధిగా ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్న కాపు, కాలవ గురించి మాటమాత్రానికైనా మొక్కుబడిగానైనా ఏమాత్రం నోరు విప్పి మాట్లాడని మెట్టు గోవిందరెడ్డి గారి గురించి కూడా ఇలాంటి వారా మన నాయకులు అని ముక్కు మీద వేలేసుకుంటున్నారు.

ఈరోజు కాపుపై కాల్వ ఫైర్, కాల్వపై కాపు ఫైర్, ఈ కలహాల కూటమి కొట్లాటల గురించి రాయదుర్గం నియోజకవర్గం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఇన్చార్జి గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం ప్రజలందరూ ముక్తకంఠంతో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన శాశ్వత మంచినీటి పథకం గురించి గానీ అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వాలు సంక్షేమాన్ని అభివృద్ధిని కలగలిపి, ప్రజలందరితో మమేకమై, ప్రజలందరి యోగక్షేమమే ముఖ్యమని నమ్మి శాశ్వత ప్రయోజనాల కోసం ఎన్నో వందల కోట్ల నిధులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే ముద్దు అని చర్చించుకుంటున్నారని గౌని ప్రతాప్ రెడ్డి ఈరోజు ఒక వీడియో మీడియాకు విడుదల చేశారు .

రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు ప్రస్తుత శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు గారికి మూడు–సార్లు అవకాశం ఇచ్చారని ఒకసారి ఎంపీగా రెండుసార్లు శాసనసభ్యులుగా ఆయన పని చేసినప్పుడు రాయదుర్గం నియోజకవర్గం కోసం ఆయన తీసుకువచ్చిన నిధుల గురించి, నియామకాల గురించి, చేసిన అభివృద్ధి పనుల గురించి, జీవోలతో కూడిన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, అలాగే ప్రస్తుత బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి కాకుండా తానేమైనా శాశ్వతంగా చెప్పుకోదగిన అభివృద్ధి చేసి ఉంటే జీవోలతో కూడిన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని మరియు ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గ ఇన్చార్జ్ అయిన శ్రీ మెట్టు గోవిందరెడ్డి గారు శాసనసభ్యులుగా, శాసనమండలి సభ్యులుగా, ఏపీఐఐసీ చైర్మన్గా ఉన్నప్పుడు వారి వల్ల రాయదుర్గం నియోజకవర్గానికి జరిగిన అభివృద్ధి గురించి,వారు రాయదుర్గం నియోజకవర్గం కోసం సాధించిన నిధులు, నియామకాల గురించి వివరిస్తూ జీఓలతో కూడిన శ్వేత పత్రాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి కోసం, సర్వతో ముఖాభివృద్ధి కోసం, పాత కాంగ్రెస్ పార్టీ వాదులంతా ఏకమవాల్సిన సమయం ఆసన్నమైనదని, ఆలోచించిన ఆశాభంగం అని ఏమాత్రం నాయకత్వ లక్షణాలు లేని మెట్టు గోవింద్ రెడ్డి గారి నాయకత్వంలో రాయదుర్గం నియోజకవర్గంలో వైయస్సార్సీపీ రోజురోజుకీ బలహీన పడిపోతుందని అలాంటి మునిగిపోయే నావలో ఉండే దానికన్నా గౌరవప్రదంగా మన పాత కాంగ్రెస్ పార్టీలో చేరి కూటమి ప్రభుత్వంతో కొట్లాడి గాని రాయదుర్గం ప్రజల శ్రేయస్సు కోసం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎదిరించి పోరాడి మన సత్తా చాటడానికి పాత కాంగ్రెస్ వాదులందరూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు.

అమలుగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి నాయకులు, వారి వారి స్వప్రయోజనాలే లక్ష్యంగా, ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ కొట్లాడుతున్నారు గాని ప్రజల ప్రయోజనాల గురించి వీరు ఏ మాత్రం ఆలోచించిన దాఖలాలు లేవని గుర్తెరగాలని రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రజలకు గౌని ప్రతాప్ రెడ్డి మనవి చేశారు.

కలహాల కాపురం అయిన కూటమిని పక్కనపెట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించాలని ఆ పార్టీ తరపున స్థానిక సంస్థలలో పోటీ చేయబోయే అభ్యర్థులకు వెన్నుదన్నుగా నిలబడి వారందరు విజయకేతనం ఎగరవేసేలా చేయాలని రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు ఆయన మనవి చేశారు.

రాయదుర్గం నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు ఆలోచించే, అటువైపు అడుగులేస్తున్న మీ స్థానిక నాయకుడైన నన్ను ఆదరించాలని అవకాశం ఇవ్వాలని గౌని ప్రతాప్ రెడ్డి రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు మనవి చేశారు

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




అనంతపురం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఈనెల 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అనంతపురం నగరంలో ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించిన పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి.. ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వతేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 2,84,774 మంది చిన్నారులు (0–5 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,785 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 5,247 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. బూత్ యాక్టివిటీని డిసెంబర్ 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మిగిలి పోయిన వారికి హౌస్ టు హౌస్ యాక్టివిటీని 22వ తేదీ మరియు 23వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ ఐఇసి కార్యక్రమాలను చేయించడం జరుగుతుందని, చిన్నారులు ఎవరు మిస్ కాకుండా, అందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు,పి యం ఓ నాగన్న,డిప్యూటీ హెచ్ ఇ ఈ గంగాధర్, వెంకటేష్,వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డి ఎస్ వి రాజు, ఏ ఎస్ ఓ ప్రవీణ్,కిరణ్ కుమార్, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ లో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

అనంతపురం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను శనివారం రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ కేంద్రంగా నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల థీమ్స్ కింద 121 ఎగ్జిబిట్లు ప్రదర్శన కోసం విద్యార్థులు మరియు గైడ్ టీచర్లు తీసుకొని రావడం జరిగింది. ఈ ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ప్రారంభించారు. జ్యూరీ సభ్యులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం మరియు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు వ్యవహరించారు.

– ఇందులో భాగంగా బహుమతి ప్రధానోత్సవానికి హాజరైన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పుట్టిల్లు లాంటిదన్నారు. ఎలాంటి పిల్లల భవిష్యత్తునైన చక్కగా తీర్చిదిద్ద గలిగేది గురువులు మాత్రమేనని, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేలా కృషిచేయాలన్నారు. ప్రతి విద్యార్థి స్వశక్తితో ఎదిగేలా, నూతన ఆవిష్కరణలు చేసి దేశ ప్రగతిని నిర్దేశించేలా తయారవ్వాలని సూచించారు. విజేతలకును అభినందించారు.

– డిఈఓ ప్రసాద్ బాబు మాట్లాడుతూ కష్టపడే తత్వం గల ఎక్కువమంది ఉపాధ్యాయులు ఉండటం అనంతపురం జిల్లా విద్యాశాఖ చేసుకున్న అదృష్టమన్నారు. ఇప్పటివరకు జరిగిన సైన్స్ ఫెయిర్ లలో జాతీయస్థాయిలో సత్తా చాటిన ప్రాజెక్టులు ఈ జిల్లా నుండి ఉన్నాయని, విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా మరింతగా ఉపాధ్యాయులు కృషిచేయాలని, సైన్స్ ప్రగతిలో విద్యార్థులను భాగస్వామ్యులుగా చేయాలని తెలిపారు.

– సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ మాట్లాడుతూ సైన్స్ అభివృద్దే దేశాభివృద్ధి అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల వుంటే దేన్నైనా సాధించవచ్చని, సమస్యను గుర్తించుట, పరిష్కారాన్ని ఆలోచించుట, నూతన ఆవిష్కరణలు చేయుట శాస్త్రీయ విజ్ఞానంలో ఒక భాగమన్నారు.




విద్యార్థులు ఆ దిశగా ప్రగతి సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.

– తదుపరి విజేతల జాబితాను పార్లమెంటు సభ్యులు ప్రకటించారు. వీరిలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు.. థీమ్స్ :

- – 1. సుస్థిర వ్యవసాయము
- – 2. వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్
- – 3. హరిత శక్తి
- – 4. సమకాలీన సాంకేతికత
- – 5. వినోద గణిత నమూనాలు
- – 6. ఆరోగ్యం పరిశుభ్రత
- – 7. నీటి పరిరక్షణ మరియు నిర్వహణ

## రాయదుర్గం గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

సమాజంలో నానాటికి తగ్గిపోతున్న మంచితనాన్ని బోధనల ద్వారా పునరుద్ధరింప చేయడానికి కృషి చేయాలని పాస్టర్లకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని చర్చిలో శనివారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ("గ్రాండ్ క్రిస్మస్") ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెరుగైన సమాజ నిర్మాణానికి పాస్టర్ల బోధనలు దోహదపడాలన్నారు. నేటి సమాజంలో మంచి తగ్గిపోయి, చెడు పెరిగిపోవడం భవిష్యత్తు తరాలకు చాలా ఇబ్బందులను కలిగించే అంశమన్నారు. సేవ, ప్రేమ, దాతృత్వాన్ని, మంచిని పెంచిన మహోన్నత వ్యక్తి క్రీస్తుయేసని కొరియాడారు. క్రీస్తు యేసు జయంతి సందర్భంగా ఈనెల 25న జరుపుకోనున్న క్రిస్మస్ పండుగను "గ్రాండ్ క్రిస్మస్" పేరుతో ముందుగా నిర్వహిస్తున్న క్రిస్టియన్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




క్రీస్తు బోధనలను ప్రచారం చేస్తూ... పదిమందికి మంచిని బోధిస్తూ ముందుకు వెళ్తున్న పాస్టర్లు నిర్వహించే పని చాలా పవిత్రమైనదన్నారు. అనేక మంది కుటుంబ, ఆరోగ్య,ఇతరత్రా సమస్యలతో మీ వద్దకు వచ్చే వారికి మీ బోధనలు, మంచి మాటల ద్వారా వారిలో స్వాంతన చేకూరుస్తూడటం గొప్ప విశేషమన్నారు. క్రిస్టియన్ సోదరులలో ఎవరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తప్పక తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు

## పరిశుభ్రమైన సమాజంతోనే స్వచ్ఛంధ్ర సాధ్యం

రాయదుర్గం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

స్వచ్ఛ రాయదుర్గం, స్వర్ణ రాయదుర్గం కోసం కలసికట్టుగా పని చేద్దామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని డాక్టర్ రాధాకృష్ణ మున్సిపల్ ప్రాథమిక /ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్వచ్ఛంద బిస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే "ముస్తాబు"కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సభలు, సమావేశాలకు పరిమితం కాకుండా ఆచరణలో లక్ష్యాన్ని చేరుకునేలా అందరూ కలసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియజేయడమే "ముస్తాబు" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సెలవిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరికి చాలా అవసరమన్నారు. ఉదయం నిద్రలేవగానే బ్రష్ చేసుకోవడం, స్నానం చేయడం, ఉతికిన బట్టలు ధరించడం శుభ్రంగా తల దువ్వుకొని ఎప్పుడూ చూడడానికి పరిశుభ్రంగా కనిపించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమన్నారు. ఇంటిని, పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఆరోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతగానో దోహదపడుతుందనే విషయాన్ని అంతా గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. వాటి స్థానంలో కాగితం, బట్ట లేదా జూట్ తో తయారుచేసిన బ్యాగులు, సంచులను ఉపయోగించాలన్నారు. ప్రజలు మారడానికి అనువైన పరిస్థితులను యంత్రాంగం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులను వారికి అందుబాటులో ఉండేలా చూడాలని గుర్తు



చేశారు. రాయదుర్గంలో వీటిని అమలు చేస్తూ ముందుకు తీసుకెళ్తే... పరిశుభ్రమైన స్వర్ణ రాయదుర్గంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

రాయదుర్గం పట్టణంలోని శాంతినగర డంప్ యార్డు వద్ద 78,000 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 7వేల మెట్రిక్ టన్నులు శుభ్రం చేయించామన్నారు. మిగిలిన చెత్తను శుభ్రపరచడానికి కొత్త కాంట్రాక్టర్ కోసం అన్వేషణ జరుగుతోందన్నారు. రాబోయే ఉగాది నాటికి ఈ ప్రాంతాన్ని అంతా శుభ్రం చేయడానికి అవసరమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాంతినగర్ పరిసర ప్రాంతాల్లో నివాస గృహాలు ఏర్పడినందున స్థానికులు ఈ చెత్త ద్వారా ఇబ్బంది పడుతున్నారు. ఈ చెత్త డంపు చేయడానికి ఊడేగోళం వద్ద 10 ఎకరాలు గుర్తించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు

## దానాలలో అన్నదానం గొప్పది 25వ శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం

శింగనమల, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

శింగనమల మరవకొమ్మ లో శ్రీ ఋష్య శృంగ మహాముని శ్రీ రంగరాయల జ్ఞాపకార్థం 25వ శనివారం అన్నదాన కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా డాక్టర.జయ నందన్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శింగనమల ఎంపీడీవో భాస్కర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం రామ్ చరణ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయనందన్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ దానములలో కెల్లా అన్నదానం మహా గొప్పదని, ఆకలిగా ఉన్నవారికి అన్నం పెట్టడం మహా అదృష్టం అన్నారు. ఈ 25వ శనివారం నాకు అవకాశం కల్పించడం అదృష్టం అన్నారు. సాటి మనిషికి సేవ చేయడం, ఆదుకోవడం నా ఆదుకోవడంలక్ష్యమని, ఇది నాకు భగవంతుడిచ్చిన అవకాశమన్నారు.



అనంతరం డాక్టర్ జయనందన్ రెడ్డిని స్వామి వారి సన్నిధిలో శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రుషింగప్ప, నల్లప్ప, అయ్యప్ప మాలధారులు, శివ మాలాదారులు, శింగనమల, శివపురం , బండమీదపల్లి చక్రాయిపేట, పెద్దమట్లగొంది నాయనవారిపల్లి, సలకం చెరువు, గోవిందరాయునిపేట ,శోధన పల్లి, పోతురాజు కాలవ , జూలా కాలవ, తదితర గ్రామాల ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు

## విశ్వనాథ్ జన్మదినం సందర్భంగా చవ్వా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



యాడికి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ జన్మదినము సందర్భంగా విశ్వనాథ్ అభిమానులు వృద్ధులతో కేక్ కట్ చేయించారు. అనంతరం వృద్ధులకు మంచి విందును ఏర్పాటు చేశారు. పెద్దల ఆశీస్సులు ఎల్లవేళలా విశ్వనాథ్‌కు ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ అన్నదానం నిర్వహించినట్లు విశ్వనాథ్ అభిమానులు తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులు మాట్లాడుతూ జన్మదినం జరుపుకుంటున్న విశ్వనాథ్ విద్యారంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేవుని కృపతో ఎప్పటికీ సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పామిశెట్టి బాలయ్య, రామమోహన్, సత్యతో పాటు విశ్వనాథ్ అభిమానులు తిరుమలేష్, శివకోటి, రాజబాబు, కార్తీక్, యువరాజ్, కుమార్, గిల్లి, వెంకటాద్రి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కోనుప్పలపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



యాడికి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మార్కే రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ట్యాంకు వద్ద మరియు ఎస్ డబ్ల్యూ పి సి సమీపంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామలక్ష్మమ్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాన్ని పచ్చగా పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ కలిసి పని చేయాలని, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ దేవా, సచివాలయ సిబ్బంది, గ్రామ సంఘం లీడర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## యాడికి ఎంఈఓ 2 గా బాధ్యతలు స్వీకరించనున్న సీతారామాంజనేయులు



యాడికి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతా రామాంజనేయులు విద్యా శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాడికి మండల ఇన్ చార్జ్ ఎంఈఓ 2 గా బాధ్యతలు స్వీకరించనున్నారు అని యాడికి మండల ఎంఈఓ కాశప్ప తెలిపారు.

## పోలియో చుక్కలతో పిల్లల ఆరోగ్యం భద్రం



యాడికి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

పోలియో వ్యాధిపై విజయం సాధించి, చిన్నారుల భవిష్యత్తును రక్షించడానికి తల్లిదండ్రులు ఐదు ఏళ్లలోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కుమ్మెత రామిరెడ్డి సూచించారు. రామిరెడ్డి మాట్లాడుతూ పోలియో మహమ్మారిని తరిమివేసి, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా ఈ పోలియో చుక్కలను వేయించాలన్నారు

## వైసిపి కార్యకర్తలకు టిడిపి తీర్థం



రాయదుర్గం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

గుమ్మఘట్ట మండలం మారంపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు, నాయకులు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. రాయదుర్గంలోని ఎమ్మెల్యే స్వగృహంలో గుమ్మగట్ట టిడిపి సీనియర్ నాయకులు ఉస్మాన్ సాబ్, రామాంజనేయులు, మండల కన్వీనర్ సన్నన్న ఆధ్వర్యంలో 18 కుటుంబాలకు చెందిన వారు టిడిపిలోకి చేరారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కండువా కప్పి వారిని తమ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా కష్టపడి పని చేయాలని, వారికి మంచి గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఆత్మకూరు అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యుల పేరు మీదుగా అన్నదాన కార్యక్రమం
- అయ్యప్ప, శివ మాలదారులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఏటా ఆత్మకూరు అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే సునీత పూజలు నిర్వహించడం, అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఆమె సోదరుడు బాలాజి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప, శివ మాలదారులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్పను కీర్తిస్తూ భజనలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. పూజల అనంతరం అయ్యప్ప, శివ మాలదారులకు పరిటాల సునీత, బాలాజీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా మాలదారులకు సా-్వములకు భోజనం వడ్డించారు. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి





యాడికి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

యాడికిలో హెల్మెట్ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ గారి ఆదేశాల మేరకు తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి మరియు యాడికి సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాల్సిన అవసరం ఉందని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. అలాగే రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యం కావాలని సూచించారు. రైతులు తమ పొలాలకు వెళ్తుంటే కూడా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. చిన్న ద్విచక్ర వాహనాల్లో కూడా హెల్మెట్ ధరించడం సురక్షితమని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, సీఐ శ్రీనివాసులు, ఎస్సై వెంకట్ రమణ, పోలీస్ సిబ్బంది మరియు యాడికికి చెందిన వివిధ వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు

## టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా విశ్వనాథ్ జన్మదిన వేడుకలు



యాడికి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని విజన్ స్కూల్ ప్రాంగణంలో జె.సి. కుటుంబ అభిమాని, జె.సి. అస్మిత్ రెడ్డి అనుచరుడు విశ్వనాథ్ జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు విశ్వనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ విశ్వనాథ్‌తో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి, టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, నరసింహ చౌదరి, కులశేఖర్ నాయుడు, పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సుబహాన్, దాసరి రామచంద్ర, బద్దెల రాముడు, సెల్ పాయింట్ చాంద్ భాషా, రహంతుల్లా, ఫైబర్ చందు, మాయకుంట్ల నారాయణ స్వామి, నంద్యాల రంగస్వామి, కూన వెంకటస్వామి, గన్నె రమేష్, కోటవీధి షేక్షా, తెల్లాకుల కేశవ, పూలతోట రవి, బోయ పాండు, మేకల రామాంజినేయులు, రాజు, వంకం రాజు తదితరులు పాల్గొన్నారు. విశ్వనాథ్ అభిమానులు తిరుమలేష్, శివకోటి, రాజబాబు, కార్తీక్, యువరాజ్, కుమార్, గిల్లి, వెంకటాద్రి, రాజశేఖర్ తదితరులు కూడా ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు

## నీరు, విద్యుత్తు సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన కూటమి నాయకులు





యాడికి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో నీటి సమస్య మరియు విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో చర్చించి కాలనీ వాసులకు ఈ సమస్యలను త్వరగా పరిష్కరించనున్నట్లు నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, జనసేన మండల కన్వీనర్ సునీల్ , టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, పెయింటర్ విజయ్, సుబహాన్, కూన వెంకటస్వామి, వంకం నాగరాజు, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, కళ్ళెముని, మహమ్మద్ రఫీ, బడే వలి, షేక్షావలి ఆంజనేయులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు

## హిందూ సమ్మేళనానికి ఇంటింటా ఆహ్వానం భారీగా హాజరుకావాలని హరీష్ బాబు పిలుపు



ధర్మవరం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ధర్మవరం కాలేజీ గ్రౌండ్‌లో రేపు సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులంతా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరుతూ ధర్మవరం పట్టణంలోని 2, 3, 4, 5 వార్డులలో ఇంటింటా ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని, ప్రజలను స్వయంగా కలుసుకుని హిందూ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానం పలికారు. ఇంటింటా తిరుగుతూ హిందూ సమ్మేళనం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ధర్మవరంలో జరగనున్న ఈ హిందూ సమ్మేళనం సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలవడంతో పాటు, హిందూ ధర్మ విలువల పరిరక్షణకు దోహదపడే మహత్తర వేదికగా నిలవనుందని పేర్కొన్నారు. హిందూ ధర్మం అనాదిగా కొనసాగుతున్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల%-%వర్ణాలకు అతీతంగా పిల్లలు, యు-వత, మహిళలు, కుటుంబ సభ్యులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ హిందూ సమ్మేళనాన్ని ఘనంగా విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనం ద్వారా హిందూ సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని, సమాజానికి స్ఫూర్తినిచ్చే సందేశం వెళుతుందని ఆయన తెలిపారు. ఈ ఇంటింటా ఆహ్వాన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, చిన్న లింగమయ్య, జూటూరు వెంకటేష్, సోమ్లా నాయక్, గంగాధర, చిట్టా రమణ, భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొని హిందూ సమ్మేళనానికి మద్దతు ప్రకటించారు

## ప్రకృతి వ్యవసాయంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ సాలిడారిటీ కార్యక్రమం




రాప్తాడు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురం డివిజన్ రాప్తాడు రూరల్ మండలం గాండ్లపర్తి,జి. కొత్తపల్లి గ్రామలలో శనివారం రోజున ఇంటర్నేషనల్ హ్యూమన్ సాలిడారిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలందరూ కలసి రైతు జి. లక్ష్మీదేవి తో ఏటీఎం మోడల్ వేయించడం జరిగింది. ఏటీఎం మోడల్ ను శనివారం రోజున సీ టి. ఐ ఓ.మరియు డీపీఎం లక్ష్మీనాయక్, మరియు డి పి యంయూ.నుండి పియం. నరేంద్ర పర్యవేక్షించారు. అనంతరం ఏ పి సీ న్ ఫ్.మోడల్స్ ప్రాముఖ్యత మరియు ఉపయోగాలు మరియు ఆర్థికాభివృద్ధి సీరికల్చర్. గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి ఏటీఎంఏ అనంతపురం బి. పద్మలత అగ్రికల్చర్ అధికారి జిల్లా వనరుల కేంద్రం అనంతపురం కె. లక్ష్మీ నర్సింహులు, బాలు నాయకె, సీరికల్చర్ ఆఫీసర్. సమాముక్త, సీరికల్చర్ టెక్నీకల్ ఆఫీసర్ ఆంజినేరెడ్డి, మరియు అనంతపురం డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు పోలియో చుక్కలు కార్యక్రమం




కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండల వ్యాప్తంగా ఆదివారం 21-12-2025 తేదీన సున్నా (0) నుంచి ఐదు (5) సంవత్సరాల లోపు ఉన్న అన్ని చిన్నపిల్లలకు పోలియో నివారణ చుక్కలు వేయబడును.మీ ఇంట్లో ఉన్న చిన్నారిని తప్పకుండా పోలియో చుక్కల పోలియో కేంద్రానికి తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించి పిల్లల భవిష్యత్తును సురక్షితంగా చేయండి. పోలియో రహిత భారత్ కోసం మనందరి బాధ్యత ఒక్క పిల్లవాడు కూడా మిస్ కాకూడదు తల్లిదండ్రులు, సంరక్షకులు అందరూ సహకరించగలరని కూడేరు మండల బిజెపి లీడర్ గోపాల్ తెలియజేశారు

## నేడే జగనన్న జన్మదిన వేడుక



కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి తనయుడు విద్యార్థి విభాగం రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ వై.ప్రణయ్ కుమార్ రెడ్డి 21-12-2025 తేదీన కూడేరు మండల కేంద్రం లో జరుగు ప్రియతమ నేత వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఉదయం 8:30 గంటలకు దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహం నకు పూలహారం వేయుట మరియు కేకు కట్టింగ్ కార్యక్రమంలో రాష్ట్ర యువ నేత ప్రణయ రెడ్డి పాల్గొంటారు.కావున ఎంపీపీ వైస్ ఎంపీపీ లు సర్పంచ్ లు ఎంపీటీసీ లు మండల కమిటీ అనుబంధ విభాగం అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు వైస్సార్సీపీ నాయకులు అందరు హాజరు అయి కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, తెలియజేశారు.

## ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మెటీరియల్ పంపిణీ




కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎన్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి 75 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమం లో భాగంగా పాఠశాలలకు టి ఎల్ ఎం మెటీరియల్ అందజేయడం జరిగింది . జల్లిపల్లి కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలకు ఈటిఎల్ఎం పంపిణీ చేయడం జరిగింది. ఈ టి ఎల్ ఎం సహాయంతో విద్యార్థులకు బేసిక్ బేసిక్ అంశాలైన అక్షరాలను గుర్తించడం పదాలను చదవడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు అనగా కూడికలు తీసివేతలు గుణకారాలు భాగాహారాలు ఈ నాలుగు విద్యార్థులు సులభంగా నేర్చుకొనుటకు ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి-2 సాయి కృష్ణ తెలియజేశారు. కార్యక్రమంలో జల్లిపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం కవిత, రిసోర్స్ పర్సన్లు అడవి రాజు, ప్రసాద్, శంకరశివరావు, సి ఆర్ పి.శివప్రసాద్ పాల్గొన్నారు.

## అనంతపురంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి ముందస్తు పుట్టినరోజు వేడుకలు



అనంతపురం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన అనంత వెంకటరామిరెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ వసీం, వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, కార్పొరేటర్ కమల్ భూషణ్, నాయకులు సాకే కుల్లాయిస్వామి, కేశవ్ రెడ్డి, సాకే శోభన్ కృష్ణా, ముత్యాలప్ప, రాఘవ, నరేంద్ర, ప్రసన్న, ప్రవీణ్, పెద్దన్న, గంగాధర్, నిఖిల్, నాని, బోయ విక్కీ, రాఘవ తదితరులు పాల్గొన్నారు

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com